తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
01 సెప్టెంబర్ 2024
పేజీలు : 08



# రోగులకు మెరుగైన వైద్య సేవలు



- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గైర్హాజరు పట్ల కలెక్టర్ ఆగ్రహం
- సిబ్బంది పనితీరు మార్చుకోవాలని ఆదేశం

**కొల్హారం (జనం సాక్షి)**

కొల్హారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న రోగులతో మాట్లాడారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వచ్చిన సమయంలో ఆసుపత్రిలో హాయ్ విభాగం వైద్యులు డాక్టర్ హర్ష, ఫార్మసిస్టు రజిత, ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ గౌడ్‌లు అనుమతి లేకుండా విధులకు హాజరు కాకపోవడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు సెప్టెంబర్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు వారికి అందజేస్తున్న చికిత్స వివరాలను సిబ్బంది కలెక్టర్కు వివరించారు. ఆస్పత్రిలోని ఫార్మసీ గదిని పరిశీలించి ఆసుపత్రిలో నిల్వ ఉన్న మందులు వివరాలను ఫార్మసిస్టును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో హాజరుహిస్తున్న పరిస్థితి కలెక్టర్ పరిశీలించారు అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వాసుపత్రులకు వచ్చేట చర్యలు తీసుకోవాలన్నారు.

మిగతా7లో



# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రానున్న రెండు రోజుల్లో భారీ, అతి భారీ వర్షాలు**

**అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రాకూడదు**

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

రానున్న రెండు రోజులు జిల్లాలో భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. 7లో..



# గణేష్ ఉత్సవాలకు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు

**ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

గణేష్ ఉత్సవాలకు పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అధికారులను ఆదేశించారు. శనివారం గణేష్ ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వచ్చే నెల 7వ తేదీన ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి వేడుకలను ప్రజలు శాంతియుతంగా జరుపుకునే విధంగా చూడాలని తెలిపారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రణాళిక ప్రకారం బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీస్ పర్మిషన్ తప్పనిసరి అని వీలైతే వారికి అవగాహన కల్పించి చేయించాలని, దరఖాస్తు అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేయాలని సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలలో పర్యటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ. ఎన్ లింగయ్య, సిఐలు శివశంకర్, రామ్ లాల్, దస్రు నాయక్ చంద్రశేఖర్ ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యాన్ని కాపాడుదాం

- అన్ని వర్గాల ప్రజలకు పోలీసుల సూచన
- బయటి వ్యక్తులపై పోలీసుల ప్రత్యేక నిఘా
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి బ్యూరో ఆగస్టు31 (జనంసాక్షి)**

మత కలహాలు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ.రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో అన్ని మతాల కుల పెద్దల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ వనపర్తి పట్టణంలో ఈ నెల 23న చాణక్య ఉన్నత పాఠశాలలోని ఓగదిలో నమాజ్ చేసుకున్నారనే విష యంపై వనపర్తి పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. సున్నిత మైన ఈ అంశంపై రాదాంతం చేయరాదని, పట్టణం లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే శక్తులకు అవకాశం ఇవ్వవద్దనే సదుద్దేశంతో ఇరువర్గాల పెద్దలు పోలీసులకు సహకరించా రని, చిన్న చిన్న సంఘట నలు సాకుగా చూపి వనపర్తి పట్టణంలో అరాచక శక్తులు చెలరేగే ప్రయత్నం చేస్తే చట్టం చూస్తూ ఊరుకోదని అరాచక శక్తుల ను ఆయన హెచ్చరించారు. ఇలాంటి సమ యంలోనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరి ంచాలని పోలీసులకు సహకరించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే శక్తుల ఆట కట్టించాలని ఆయన ప్రజలకు సూచించారు. వనపర్తి జిల్లా పోలీస్ యంత్రాంగంపై



మాకు పూర్తి నమ్మకం ఉందని వ్యక్తం చేసిన హిందూ ముస్లిం మత పెద్దలు వనపర్తి జిల్లాలో అందరూ అన్నదమ్ముల వలె పండుగలు కలిసిమెలిసి చేసుకుంటాము బయట హైదరాబాద్ ఇతర ప్రదేశాల నుంచి వచ్చిన వ్యక్తులు అనవసరంగా మత కలహాలు సృష్టించాలని ఉద్దేశంతో సోషల్ మీడియాలో అసత్యపు మెసేజ్ లు ఫార్వర్డ్ చేసి పబ్లిక్‌ను పక్కదోవ పట్టిస్తున్నారని మత పెద్దలు అన్నారు.

మిగతా7లో

# మెదక్ మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన



**మెదక్ బ్యూరో, ఆగస్టు 31(జనం సాక్షి):**

మున్సిపల్ కార్మికురాలు మృతి చెంది ఐదు నెలల గడిచినా ఎలాంటి బెనిఫిట్స్ వారి కుటుంబానికి ఉద్యోగం లేదంటూ మున్సిపల్ కార్యాలయం ముందు నిరసనకు దిగిన సంఘటన మెదక్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ముందు చోటుచేసు కుంది. మెదక్ పట్టణానికి చెందిన ఐతారం దుర్గమ్మ గత మే నెలలో మృతి చెందింది. ఈ రోజు మున్సిపల్ సమావేశం ఉందనీ తెలుసుకున్న దుర్గమ్మ వారసులైన ప్రభాకర్, సుభాష్ ఆందోళన చేపట్టారు. సంబంధిత అధికారులకు మరణ ధృవీకరణ పత్రం అందించి నప్పటికి ఎలాంటి స్పందన లేదని దుర్గమ్మ ఫోటోతో మున్సిపల్ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. ఐదు నెలల క్రితం మృతి చెందిన తమ కుటుంబానికి ఎలాంటి బెనిఫిట్స్,ఉద్యోగం ఇవ్వలేదని దుర్గమ్మ వారసులు వాపోయారు. మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.



## ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సయ్యద్ ఎజాస్ అలీ

**కల్వకుర్తి ఆగస్టు 31(జనం సాక్షి)**

కల్వకుర్తి పట్టణంలోని 14వ వార్డు గాంధీనగర్ కాలనీ ప్రజలు ప్రధాన సమస్యలు సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇండ్లపై ప్రమాదకరంగా వేలాడుతున్న కరెంటు వైర్లు కొన్ని పాత ఇండ్లు కూలడానికి ఉన్నాయని ఇట్టి సమస్యలను 14వ వార్డ్ గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ ఎజాస్ అలీ మాట్లాడుతూ పలుసార్లుసిసి రోడ్.అండర్ గ్రౌండ్ డేనేజ్. వేలాడుతున్న కరెంటు వైర్ల సమస్యను గాంధీనగర్ కాలనీవాసులు తమ దృష్టికి తీసుకొచ్చారని అట్టి సమస్యను కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ అలాగే కొత్తగా వచ్చిన కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే సమస్య పరిష్కరించే విధంగా పాటు పడతానని అలాగే 14వ వార్డ్ గాంధీనగర్ కాలనీ వాసులకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుంటానని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సుల్తాన్, నాగరాజు, యాదయ్యలో, యాదమ్మ, అలివేల, గాంధీనగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతమ్మను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి,ఆగస్టు31(జనంసాక్షి):**



రేవల్లి మండల పరిధిలోని కొంకలపల్లి మాజీ సర్పంచు, బీఆర్ఎస్ నేత జగదీష్ మాతృమూర్తి పార్వతమ్మ అనారోగ్యానికి గురై నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం ఆమెను పరామర్శించారు.నిమ్స్ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వృద్ధాప్యంలో అనారోగ్య సమస్యలు వేధించడం సహజమని, వాటికి కుంగిపోకుండా ధైర్యంగా ఉండడమే సరైన చికిత్సని నిరంజన్ రెడ్డి ఆమెకు సూచించారు. తల్లిదండ్రుల బాగోగులు చూసుకోవడం పిల్లల ప్రధాన బాధ్యతని హితవు పలికారు. నిరంజన్ రెడ్డి వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

**పెబ్బేరు ఆగస్టు 31 (జనం సాక్షి)**



పెబ్బేరు మండలం జాతీయ రహదారిపై గల తోమాలపల్లి సమీపం లోని జూరాల ప్రధాన ఎడమ కాలువలో శుక్రవారం సాయంత్రం గల్లంతయిన వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు శనివారం ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ ఆదోనికి చెందిన సోమశేఖర్ హైదరాబాదు నుండి తన మిత్రుడు ఆనంద్ కుమార్ జాదర్ (35) తో కలిసి హైదరాబాదు నుండి మోటార్ సైకిల్ పై ఆదోని వెళ్తున్నారు. ఈ క్రమంలో తోమాలపల్లి జాతీయ రహదారి దగ్గర జూరాల కాలువలో కాలు ముఖం పడుకోవడానికి దిగిన అనిల్ కుమార్ నీటి ఉధృతికి కాలువలో గల్లంతయ్యాడు.తోటి స్నేహితుడు పోలీసులు కు ఫిర్యాదు చేశారు శనివారం మధ్యాహ్నం శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లి సమీపంలో కాలువలో కొట్టుకుపోతున్న శవాన్ని గుర్తించి బయటకు తీసినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## జలపాతంగా ఉమామహేశ్వర స్వామి క్షేత్రం

**అచ్చంపేట ఆగస్టు 31 (జనం సాక్షి)**



మండల పరిధిలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి అచ్చంపేట మండలంలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయం జలమయంగా మారింది. భారీ వర్షానికి వర్షపు నీరు దేవాలయం ఆవరణలోకి ప్రవేశించడంతో ఆలయం పూర్తిగా వర్షపు నీటితో నిండిపోయింది. అర్ధరాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వర్షపు నీరు ఏరులై పారుతోంది. భారీగా కురుస్తున్న వర్షపు నీటితో కొండ చర్యలు విరిగిపడే ప్రమాదం ఉందని జలపాతాలను తిలకించేందుకు భక్తులు ఎవ్వరు వెళ్ళవద్దని అచ్చంపేట ఎస్సై రాము తెలిపారు

# ఆయుర్వేద వైద్యంలో అత్యుత్తమ చికిత్సలు

**జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్**

**కల్వకుర్తి ఆగస్టు 31(జనం సాక్షి)**

ఆయుర్వేదం వైద్యంలో అత్యుత్తమైన చికిత్సలు ఉన్నాయని నాగర్ కర్నూల్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్ అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని ఎలికల్ గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద హాస్పిటల్‌లో శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీలో నేషనల్ ఆయుష్ మిషన్ తరపున జీరియాట్రిక్ వయో వృద్ధులకు క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నిరకాల ఆరోగ్య సమస్యలకు పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని 70కు పైగా వృద్ధులు పాల్గొని వైద్య సేవలు పొందారని వారు తెలిపారు. అదేవిధంగా వృద్ధాప్యంలో వచ్చే అనేక ఆరోగ్య సమస్యలను ఆయుర్వేద మందులతో నివారించవచ్చని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆయుర్వేద వైద్య బృందం సీనియర్ డాక్టర్ గాయత్రి,డాక్టర్ శ్రీదేవి ఫార్మసిస్ట్‌లు నర్మద, బిచ్యానాయక్, స్థానిక మాజీ విద్యాకమిటీ చైర్మన్ బ్రహ్మం, స్థానిక నాయకులు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.





## జ్యువెలర్స్ షాపును ప్రారంభించిన మాజీ ఎంపీ

**వనపర్తి, ఆగస్టు 31 (జనంసాక్షి):**

వనపర్తి పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన జేబీ జ్యువెలర్స్ షాపును మాజీ రాజ్య సభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. జ్యువెలర్స్ షాపు యజమాని రాగి వెంకటే యజమాని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రావుల చంద్రశేఖర్ రెడ్డి గారి వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి. కృష్ణ, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు టిడిపి గౌస్, మహ్మద్ వహీద్, కలకొండ రామచంద్ర, జె.లీలావతి, కొత్తకోట బాలయ్య నాయుడు, తదితరులు ఉన్నారు.




## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిద్దాం

**కల్వకుర్తి ఆగస్టు 31(జనం సాక్షి)**

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పిలుపుమేరకు సెప్టెంబర్ 2న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈరోజు కల్వకుర్తి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కల్వకుర్తి మున్సిపల్ బిజెపి సమావేశాన్ని పట్టణ అధ్యక్షులు బోడ నరసింహా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ యన్నం శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదులో భాగం కావాలని, ప్రతి బూతులో ప్రతి ఇంటికి వెళ్లి 200 మంది సభ్యత్వ నమోదు కార్యక్రమాని విజయవంతం చేయాలని సూచించారు. దేశంలో నరేంద్ర మోదీ అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ప్రజలకు వివరించి బిజెపి సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైనా ప్రతి ఒక్కరిని సభ్యత్వ నమోదుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇటీవల కల్వకుర్తి పట్టణం నుండి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన చందు ముదిరాజు ను బిజెపి నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ నీరుకంటి రాఘవేందర్ గౌడ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర శేఖర్ రెడ్డి, బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్ల రవి గౌడ్, బిజెపి నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, గంగాధర్, పెద్దారి విజయ్, నరేష్ గౌడ్, శ్రీధర్,రాకేష్, కల్వకుర్తి పట్టణ బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.




## వర్షాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వనపర్తి రూరల్ ఎస్సై పి. జలంధర్ రెడ్డి

**వనపర్తి బ్యూరో ఆగస్టు 31 (జనంసాక్షి)**

వనపర్తి మండలంలో మూడు నాలుగు రోజుల నుంచి ఎడతెరిపులేని భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా వనపర్తి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాలను కొని తెచ్చుకోకుండా ప్రతి ఒక్కరు చైతన్యం కావాలని వనపర్తి రూరల్ ఎస్సై పి.జలంధర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి వనపర్తి మండల ప్రజలకు పోలీసుల సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని ఈ మధ్యకాలంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, మట్టి మిద్దెలు గుడిసెలు తదితర నివాస ప్రాంతాలు ప్రమాదపరితంగా ఉన్నా ఇండ్లలో ఉండకూడదు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. భారీ వర్షాల వల్ల ప్రజలు చెట్ల కింద, కరెంటు స్తంభాల కింద, కరెంటు వైర్ల కింద, మట్టి మిద్దెలు, పూరి గుడిసెలు ఇండ్లలో తల దాచుకోకుండా ముందుగానే అప్రమతం కావాలని ఆయన కోరారు, ఏ క్షణంలో ఈ వర్షాల వల్ల కరెంటు వైర్లు తెగిపడే ప్రమాదం ఉంటుందని విపరీతమైన గాలి వర్షానికి కరెంటు షాక్ తో పాటు ఇల్లు కూడా కూలిపోతున్నాయని గ్రామీణ ప్రాంత ప్రజలతో సహా జిల్లా ప్రజలు కూడా ఈ విషయం పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రత్యేకంగా రాజకీయ పార్టీల నాయకులు మేధావులు విద్యావంతులు యువకులు, ప్రజలను చైతన్యం చేసి అవగాహన కల్పించాలని ఆయన కోరారు.



## బరువు..బాధ్యత..!

**రాజోలి, ఆగస్టు 31 (జనంసాక్షి) :**

కూటి కోసం కోటి విద్యలన్నట్లు ఈ దృశ్యం చూస్తే అర్థమవుతుంది. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. మనిషి కడుపు నింపుకోవడం కోసం రోజు నానా అవస్థలు పడుతున్నారు. అందులో భాగంగా ఓ తల్లి చంటి బిడ్డను నడుముకు కట్టుకొని తలపై బరువు గల దుస్తుల బ్యాగుని పెట్టుకుని ఆయా గ్రామాలు తిరుగుతూ ఓ మహిళ శనివారం తూర్పు గార్లపాడులో దుస్తులు విక్రయించేందుకు వచ్చింది. ఈ దృశ్యం చూసిన జనంసాక్షి విలేకరి క్లిక్ మనిపించాడు.

# నిత్యవసర ధరల అదుపులో పాలకులు విఫలం: సిపిఐ

**వనపర్తి బ్యూరో ఆగస్టు31 (జనంసాక్షి)**

నిత్యవసర సరకుల ధరలను అదుపులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీరామ్ విమర్శించారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిపిఐ ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. బియ్యం, పప్పు, నూనెలు, ఎల్లిగడ్డ, ఉల్లిపాయలు, చింతపండు, జొన్నలు, రాగులు, కూరగాయలు ధరలు సామాన్యుడు కొనలేనంతగా పెరిగాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుతవ్వం రేషన్ షాపుల ద్వారా14 రకాలషాపులకాల నిత్యవసరకులను రేషన్ షాపుల ద్వారా సరఫరా చేసేదనిద్వారాషాపుల



ద్వారా పంపిణీ చేసేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక వాటికి పాతరేసిందన్నారు. కేంద్రం చక్కెర, గోధుమలు, బియ్యం జొన్నలు రేషన్ షాప్ ల ద్వారా ఇచ్చేదన్నారు. ఏ ఒక్కసరకు కేంద్రం ఇవ్వటం లేదన్నారు. ఫలితంగా ధరలు పెరిగి సామాన్యులు అల్లాడుతున్న పాలకులు మొద్దు నిద్ర పోతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కళ్ళు తెరిపించేందుకు సిపిఐ జాతీయ కమిటీ సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు దేశవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం వద్ద అధిక ధరలకు వ్యతిరేకంగా ధర్నాలు చేయాలని పిలుపునిచ్చిందన్నారు. తెలంగాణలో రెండవ తేదీన జిల్లా కలెక్టర్ల కార్యాలయాల వద్ద ధర్నాలు జరుగుతాయని నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మాజీ అధ్యక్షురాలు పి కళావతమ్మ, సిపిఐ పట్టణ కార్యదర్శి జె రమేష్, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, పానగల్ మండల కమిటీ సభ్యుడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిజెపి ఉమ్మడి మాగనూర్ మండల బిజెపి సమావేశం

**మాగనూర్(జనం సాక్షి):**



భారతీయ జనతా పార్టీ ఉమ్మడి మాగనూర్ మండల బిజెపి కార్యకర్తల సమావేశం ఈ నెల1న మాగనూర్ మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయంలో జరుగుతుందని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప తెలిపారు. ఈ సమావేశంలో సభ్యత్వ నమోదుపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య ,జిల్లా కన్వీనర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు. సమావేశానికి ముఖ్య కార్యకర్తలు బూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో అన్నదానం

**మల్దకల్ ఆగస్టు 31 (జనంసాక్షి)**

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం నాల్గవ శనివారం కావడంతో భక్తుల సందడి నెలకొంది. ఉదయం దేవాలయంలో అర్చకులు, వాల్మీకి పూజారులు అభిషేకాలు, అర్చనలు, మంగళహారతి నిర్వహించారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయానికి వచ్చిన భక్తులకు గద్వాల మండలం సంగాల గ్రామ వాస్తవ్యులు అయ్యప్పరెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు శీను,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి

**వీపనగండ్ల ఆగస్టు 31(జనం సాక్షి)**



వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలో సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ సమావేశం మండ్ల కృష్ణయ్య అధ్యక్షతన పార్టీ మండల కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా పట్టాదారు పుస్తకం ఉన్న ప్రతి రైతుకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి చెయ్యకపోవడం దారుణమన్నారు. ఇప్పటివరకు 50 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. రేషన్ కార్డు లేదని ఆధార్ కార్డు లింక్ లేదని ఇతర సాంకేతిక కారణాల అంశాలతో రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని అన్నారు. 2 లక్షల రూపాయలు ఉన్న రైతులకు పైన ఉన్న డబ్బులు కడితే ఇస్తామంటున్నారు కానీ బ్యాంకుల దగ్గరికి వెళితే కట్టించుకోవడం లేదు అని అన్నారు. కాబట్టి ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతు భరోసా అభిప్రాయాల పేరుతో కాలయాపన చేసి రైతులకు పెట్టుబడి సహాయం చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరైన పద్ధతి కాదన్నారు.రైతులు పెట్టుబడి కోసం ప్రైవేటు వడ్డీలు తీసుకొని వ్యవసాయం చేస్తుందన్నారు. వెంటనే రైతు భరోసా డబ్బులు రైతులకు జమ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం వనపర్తి జిల్లా మూడవ మహాసభలు నవంబర్ 9,10 తేదీలలో వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ మహాసభ జయప్రదం కోసం సెప్టెంబర్ 14 వ తేదీన ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబోతున్నట్లు వారు తెలిపారు. మహాసభ జయప్రదం కోసం మండలంలోని ప్రముఖులు, మేధావులు, వ్యాపారులు, రైతులు, కూలీలు, ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి మహబూబ్ పాష,మురళి, మండల నాయకులు ఆరు మౌలాలి, సి.హెచ్ వెంకటయ్య, ఖాజా హుస్సేన్, రవి ప్రసాద్, వి కృష్ణయ్య, బాలగౌడ్ ,నిరంజన్, నాగరాజు,రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మి నరసింహ స్వామీ హెూమం

**మా గనూర్ ఆగస్టు 31(జనం సాక్షి):**

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వెండి మూర్తి హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ లక్ష్మీనరసింహస్వామికి 8 కేజీల విగ్రహానికి దేవాలయ వెండితో కలిపి 15 మంది దాతల సహకారంతో విగ్రహం తయారు చేయించారు. శ్రావణమాసం చివరి శనివారం రోజు జరిగిన హెూమం పూజ కార్యక్రమంలో మూడు కుటుంబాల భక్తులు పాల్గొన్నారు. వెండి విగ్రహ దాతలు రైచూర్ చంద్రుడు జులారి శ్యాము బాలస్వామి ఉజ్జలి వెంకటయ్య, కోమటి వాబయ్య, సైదాపూర్



శరణప్ప, వడ్వాట్ చంద్రశేఖర్, జనార్ధన్, ఓబులేష్ ,హనుమంతు, వెంకటయ్య ,లింగంపల్లి నరసింహులు, ఏలేరు హనుమంతు, కోమటి జగదీష్ తదితరులు సాయ సహకారాలతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి సుభాష్, కర్చకులు కిష్టయ్య చారి, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వాకిటి వాబయ్య, పుంజనూరు బాలరాజు, కోశాధి కారి అలం కుంటఆంజనేయులు, గ్రామ పెద్దలు కృష్ణయ్య దేవేంద్రప్ప శివలింగయ్య, శెట్టి నరేందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, యువకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడి కేంద్రాలు సమయం పాలన పాటించాలి

**మల్దకల్ ఇన్చార్జి సిడిపిఓ నాగరాణి**

**మల్దకల్ఆగస్టు 31 (జనంసాక్షి)**

మల్దకల్ ప్రాజెక్ట్ పరిదిలో సెక్టార్ స్థాయి సమావేశాలలో భాగంగా శనివారం రైతు వేదికలో మల్దకల్,గట్టు,ఐజ మండలాల అంగన్వాడీ టీచర్లకు సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశానికి సిడిపిఓ నాగరాణి మాట్లాడుతూ..అన్ని అంగన్వాడి కేంద్రాలు 9 నుంచి 4 గంటల వరకు నిర్వహించాలి,మెనూ పాటించాలి పరిశుభ్రత పాటించాలి,అంగన్వాడి కేంద్రానికి కావలసిన మౌలిక వసతుల వివరాలను జిపి సెక్రటరీకి అందివ్వగలరు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు పోషణ మాసం కార్యక్రమాలను గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం గ్రామాలలోని వివిధ శాఖల సమన్వయంతో నిర్వహిస్తూ విజయవంతం చేయాలి. అంగన్వాడి కేంద్రాలలో టీచర్ల హెల్పర్ల పని విధానంలో మెరుగైన మార్పులు, ఫలితాలు ఉండేలా శ్రద్ధ చూపాలని,పిల్లలకు మ్యాట్స్ పైన కూర్చోబెట్టాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగరాణి,జిల్లా



పోషణ అభియాన్ కోఆర్డినేటర్ కళ్యాణ్ రెడ్డి, సూపర్వైజర్లు సంధ్య, వాసంతి, వెంకటేశ్వరి, తెల్లమ్మ, మండలాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ 2024 చట్టాన్ని వ్యతిరేకిస్తాం

**పెబ్బేరు ఆగస్టు 31 (జనం సాక్షి)**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టం2024 ద్వారా ముస్లిం సామాజిక వర్గానికి తీరని నష్టం జారుగుతు న్నారు. ఈ సవరణ చట్టం వ్యతిరేకంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సెప్టెంబర్ 01 సాయంత్రం 7.00 గంటలకు శాలిమార్ ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షులు ఎం.డి ఆఫ్రోజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ ఇండియా పర్సనల్ లా బోర్డ్ ఛైర్ పర్సన్ ఖలీల్ సైఫుల్ల రెహమాన్ ఎంఐఎం పార్టీ అధినేత జనాబ్ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ పాల్గొని వక్ఫ్ సవరణ చట్టం గురించి మాట్లాడనున్నారు. కావున బహిరంగ సభకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మరియు మండల గ్రామ మైనార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మాగనూర్(జనం సాక్షి):**

మాగనూర్ మండల కేంద్రంలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీ హరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సమస్యలను గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. పాఠశాలలోని వర్షం కారణంగా ఏర్పడిన బురద గుంతలను వెంటనే పరిష్కరించాలని మండల నాయకులకు సూచించారు.



## సంగంబండ రిజర్వాయర్ నాలుగు గేట్లు ఎత్తివేత

**మక్తల్ ఆగస్టు 31 (జనంసాక్షి)**

మక్తల్ మండల పరిధిలోని బీమా ప్రాజెక్టులో అంతర్భాగంగా నిర్మించిన సంగంబండ రిజర్వాయర్‌కు వరద పోటెత్తుతుంది. రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి సంగంబండ రిజర్వాయర్ కు భారీగా వరద నీరు వచ్చి చేరడంతో శనివారం అధికారులు నాలుగు గేట్లు ఎత్తి నీటిని దిగకు విడుదల చేశారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రైతులు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడం వలన వాగు దగ్గరకు ఎవరు వెళ్లకూడదని నీటి పారుదల అధికారులు హెచ్చరించారు.



## దోమల బారిన పడకుండా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

### ఎంపీడీవో శ్రీనివాసరావు

**వీపనగండ్ల ఆగస్టు 31(జనం సాక్షి)**

వీపనగండ్ల మండల సంగినేనిపల్లి గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో స్పెషల్ అధికారి ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో తిరుగుతూ దోమలు పెరగకుండా ఉండాలంటే గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంటి చుట్టూ నీటిని నిల్వ ఉంచుకోకుండా పరిశుభ్రంగా ఉంచాలని సలహా ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో తిరుగుతూ నీటిని నిల్వ ఉంచుకున్న డ్రమ్ములను పూల తొట్టెలను, పరిసరాల ప్రాంతాన్ని భాగాలను పరిశీలించారు. దోమల నుండి ప్రజలు జ్వరం బారిన పడకుండా ఉండాలంటే చేతులను పరిశుభ్రంగా కడుక్కొని వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామ్,అంగన్వాడి టీచర్లు, టిపి, ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పొంగిపొర్లుతున్న తిరుమలగిరి వాగు

**బాలానగర్ ఆగస్టు 31 (జనం సాక్షి)**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా బాలనగర్ మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో ఉన్న తిరుమలగిరి వాగు పొంగిపొర్లుతోంది. భారీ వర్షాల కారణంగా చాలాకాలం తర్వాత వాగు పొంగిపొర్లుతుండడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వాగు ద్వారా పంట పొలాలకు నీరు అందించడమే కాకుండా భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందని ఈ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బాలనగర్ మండలంలో పలు వాగులు కూడా పొంగిపొర్లుతుండడంతో మండల వాసులు ఆయా గ్రామాల ప్రజలు పొంగిపొర్లుతున్న ప్రదేశాలను సందర్శిస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నీట మునిగిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

**అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట నియోజకవర్గంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో శనివారం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి నియోజకవర్గంలో నారాయణపేట, కోయిల కొండ మండలాల్లోఎమ్మెల్యే పర్యటించారు.రైతులు సాగు చేసుకొని నీట మునిగిన పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యాన్ని ఇచ్చారు. నారాయణపేట మండల పరిధిలోని అమ్మిరెడ్డి పల్లి గ్రామ శివారులోని యతన్ కుంటకు గండిపడటంతో కాల్వ పూడికపోవడం జరిగింది. రైతులతో ఎమ్మెల్యే మాట్లాడి వివరాలు తెలుసుకొన్నారు. యుద్ధప్రతిపదికన కుంటకు పడిన గండిని పూడ్చివేయాలని, పూర్తి స్థాయిలో శాశ్వత మారమ్మత్తు పనులు



చేపట్టాలని అక్కడి నుండి ఫోన్ ద్వారా నీటిపారుదల శాఖ, అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అదేవిధంగా కోటకొండ, నెమ్ముల పల్లి, గ్రామాల చెరువులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పాడుబడిన ఇండ్ల మధ్యన మరియు మట్టిమిద్దెలు ఉన్న ఇంట్లో నివసిస్తున్న వారికి వెంటనే ఖాళీ చేయించాలన్నారు.వర్షాల కారణంగా ప్రజలు ప్రమాద బారిన పడకుండా,వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటూ అవసరమైన వారికి సహాయక చర్యలు అందించడానికి అధికారులు సూచించారు. రైతులు దిగులు పడాల్సిన అవసరం లేదని రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. విద్యుత్, రెవిన్యూ, నీటిపారుదల, పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఫోన్ ద్వారా ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు శివారెడ్డి, రాజిరెడ్డి, వెంకు గౌడ్, అఖిలేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాల వల్ల మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్ యాదవ్

**శ్రీరంగాపూర్ ఆగస్టు 31 (జనంసాక్షి)**

భారీ వర్షాల వల్ల ప్రజలను అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ పాత ఇంట్లో చెట్ల కింద కరెంటు తీగలు బోరు బావి దగ్గర కరెంటు తీగల వద్ద జాగ్రత్తగా ఉండకూడదని తగు ప్రదేశాలకు వెళ్లాలని కోరుతూ ఇండ్లలో నుంచి ఎవరు బయటికి రాకుండా జాగ్రత్తగా తీసుకోవాలని కోరారు. భారీ వర్షం వల్ల వనపర్తి జిల్లా పరిధిలోని ఎక్కడైనా సమస్యలు వస్తే రెవెన్యూ అధికారులకు పంచాయతీ సెక్రెటరీ పోలీస్ అధికారులకు గాని నా దృష్టికి గాని మండలం పరిధిలోని కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకవెళ్లాలని సూచించారు. వర్షం వల్ల నష్టం చేకూరి నా వారికి ప్రభుత్వం దృష్టికి సమస్య తీసుకువెళ్లి వారికి ప్రభుత్వపరంగా అందగా ఉండేలా అధికారులతో మాట్లాడి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్ యాదవ్ తెలియజేశారు.



# నల్లమలలో పొంగి పొర్లుతున్న వాగులు



**అచ్చంపేట ఆగస్టు 31 (జనం సాక్షి)**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోని వల్ల అచ్చంపేట మండలం లో జోరు వాన కురుస్తుండడంతో అచ్చంపేట నుండి చౌటపల్లి కి వెళ్లే దారిలో లొద్ది మల్లయ్య కొండలలో నుంచి వచ్చే వాగు భారి వరద ఉధృతితో పొంగిపొర్లుతుంది ఈ వాగు దాదాపు 10 సంవత్సరాల తర్వాత ఉధృతంగా ప్రవహిస్తుండడంతో చౌటపల్లికి నుంచి బాణాల, బిళ్ళకుల, వెంకటగిరి వెళ్లే గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచి పోయాయి. ఈ వాగు దాటి వెళ్లే వ్యవసాయ కూలీలు మరియు వ్యవసాయదారుల పనులకు ఆటంకం కలిగింది అదేవిధంగా ఈ వాగు కింద ఉన్నటువంటి సాగుభూమి దాదాపుగా 2 వేల ఎకరాల భూమి వరి పంటతో సాగులోకి రానుంది ఈ నేపథ్యంలో చౌటపల్లి మరియు అచ్చంపేట చుట్టుపక్కల ప్రజలు ఈ వాగు రాకతో తమ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## వనపర్తి దస్తావేజుల లేఖరుల సంఘం నూతన కమిటీ

**వనపర్తి,ఆగస్టు 31(జనంసాక్షి):**

వనపర్తి సబ్ రిజిస్టార్ ఆఫీస్ దస్తావేజుల లేఖరుల సంఘానికి నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శేక్ జహంగీర్ తెలిపారు. అధ్యక్షుడిగా కాట మోని కృష్ణగౌడ్ ,గౌరవాధ్యక్షుడిగా పీఎం. జియఉల్లా, ప్రధాన కార్యదర్శిగా పీఎల్ .శివకుమార్, సలహాదారుడిగా ఎస్. శ్రీనివాసమూర్తి, కోశాధికారిగా బత్తిని మధుసూదన్ ,కార్యవర్గ సభ్యులుగా పి .అమర్ నాథ్ రెడ్డి, ఎన్. సురేశ్ జయరాములు, పి కె మహేందర్ గౌడ్ పి. మణి వర్ధన్ రెడ్డి, ఉందెకోటి మహేశ్, జి. సందీప్, కాగితాల రాజేశ్, జి. నవీన్ సాగర్, మన్నెం కొండ, టి.కళ్యాణ్, రంగం శేఖర్, జి. శ్రీకాంత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

# ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో భారీ వర్షం

**పొంగిపొర్లుతున్న వాగులు**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలు నిండిపోయి అలుగులు పారుతూ వాగులు పొంగిపొరుతున్నాయి. జూరాల ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరుకోవడంతో ప్రాజెక్టు 45 గేట్లు ఎత్తివేసి అధికారులు దిగువకు నీరును విడుదల చేస్తున్నారు. దేవరకద్ర నియోజకవర్గంలోని బండారుపల్లి గ్రామం వద్ద ఉన్న ఊక చెట్టు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ వర్షాలు పంటలకు అనుకూలంగా ఉన్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

**జలదిగ్బంధంలో జడ్చర్ల ఏరియా ఆసుపత్రి**

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన 100 పడకల ఏరియా ఆసుపత్రి జలదిగ్బంధంలో చిక్కుకుంది. శనివారం ఆస్పత్రి ప్రధాన గేటు నుండి ఆసుపత్రిలోకి వెళ్లకుండా నీరు నిండిపోవడంతో రోగులు నానా అవస్థలు పడ్డారు. వరద నీరు సైతం ఆస్పత్రిలోకి చేరింది. దీంతో ఆసుపత్రిలో ఉన్న రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత ప్రభుత్వంలో ఉన్న అప్పటి ఎమ్మెల్యే అనుచరుల రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం, వారి స్వలాభం కోసం లోతట్టు ప్రాంతంలో ఈ ఆసుపత్రిని నిర్మించాలని వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రస్తుత జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్యమంత్రి కోరారు.

**మహబూబ్ నగర్ జిల్లాలో వర్షపాతం**

జిల్లా వ్యాప్తంగా గడిచిన 24 గంటలలో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. అత్య ధికంగా బాలానగర్ మండలంలో 37.0 మి.మీ వర్షపాతం నమోదయింది. మహబూబ్ నగర్ రూరల్ మండలంలో 35.0మి.మీ, మూసాపేట మండలంలో 34. 8, హన్వాడలో 23. 8, నవాబుపేటలో 23. 4, మహమ్మదాబాద్‌లో 22. 3, అడ్డాకల్ లో 19. 8, దేవరకద్రలో 17. 5, కౌకుంట్లలో 15. 5, మహబూబ్ నగర్ అర్బన్‌లో 129 మి.మీ వర్షపాతం నమోదయినట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

# దంచి కొట్టిన వర్షం..పారిన అలుగులు

**పలు గ్రామాలకు నిలిచిపోయిన రవాణా**

**నీట మునిగిన పంటలు**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లాలో శుక్రవారం రాత్రి శనివారం వర్షం దంచికొట్టడంతో అనేక గ్రామాల చెరువుల్లో నీరు చేరి జలకళ సంతరించుకున్నాయి. ఒక్కరోజులోనే ఊహించని వర్షం కురియడంతో రైతుల్లో ఓవక్క ఆనందం మరోపక్క ఆందోళన అలుముకున్నాయి. చెరువులు నిండి అలుగు



పారాయి.దాంతో వరద నీటితో వాగులు పొంగి పొర్లుతున్నాయి. దాంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఉట్కూర్ మండలం మల్లేపల్లి వాగు వరదలో కారు చిక్కుకు పోయింది.కాగా అనేక గ్రామాల్లో వరద నీటిలో పత్తి,వరి పంటలు మునిగిపోయాయి. వరద ఉధృతికి పంట దెబ్బతిని రైతులు నష్టపోయారు.నీరు పొలాల నుంచి వెళ్లకపోతే మరింత పంట నష్టం జరిగే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నారాయణపేట మండలం కోట కొండ, జాజాపూర్, అపిరెడ్డి పల్లి బండగొండ, అభంగాపూర్ తదితర చెరువులు అలుగు పారి జలకళ సంతరించుకున్నాయి.

# 523 సర్వే నెంబర్‌లో పట్టాలు ఇచ్చింది కాంగ్రెస్, ఇల్లు కూల్చింది కాంగ్రెస్సే



**మహబూబ్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కె.సి. నర్సింలు**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పట్టాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే, ఇల్లు నిర్మించుకున్నాక కూలగొట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మహబూబ్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే మహబూబ్ నగర్ క్రిస్టియన్ పల్లిలోని 523 సర్వే నెంబర్ లో పేదలకు పట్టాలు ఇచ్చారని , ఇప్పుడు అదే ప్రభుత్వం ఇల్లు కూలగొట్టడంలో ఆంతర్యం ఏమిటో కాంగ్రెస్ నాయకులు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. దొంగ పట్టాలని మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు నాయకులు ఎందుకు విచారణ చేయడం లేదని ప్రశ్నించారు .పట్టాలి ఇచ్చేందుకు డబ్బులు తీసుకున్నారని , దొంగ పట్టాలని మాట్లాడుతున్న నేతలు విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు . కానీ అలా చేయకుండా పేదల ఇండ్లను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి సమయంలో ఇళ్లలో ఉంటున్న వారిని అందరూ బయటికి రండి అని పిలిచి పోలీసు బందోబస్తుతో పిల్లలు కూలగొట్టారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు . వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడం సరికాదని , కాంగ్రెస్ పార్టీ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. 523 సర్వేనెంబర్ విషయంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆయన సోదరుడిపై కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని, కాంగ్రెస్ వారి రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి ఆరోపణలు చేస్తుందని ఆయన విమర్శించారు. ఇప్పటి ఎమ్మెల్యే వాస్తవాలు తెలుసుకొని ఇల్లు కూలగొట్టిన పేదలకు అక్కడే మళ్ళీ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు శివరాజ్, కౌన్సిలర్ అనంతరెడ్డి లు మాట్లాడుతూ బీసీ నాయకులను హేళన చేసే విధంగా వినోద్ కుమార్ మాట్లాడడం సరికాదన్నారు. పేద ప్రజల కోసం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆదర్శనగర్ వెళ్తే స్థాయిని మరిచి వినోద్ కుమార్ చౌకబారు ఆరోపణలు చేయడం సరికాదన్నారు . కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరును, ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సమయం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ ను విమర్శించే స్థాయి అర్హత ఆయనకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత జంబులయ్య, శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, సుధాకర్, శ్రీను, సత్యం, కిషన్ పవర్, వరద భాస్కర్, రాములు, పాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో కోరారు. వర్షాల వల్ల ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే అధికారుల దృష్టికి తీసుకురావాలని అందుకోసం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటల పాటు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హెల్ప్ లైన్ 9154283914 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.





## ఆంజనేయ స్వామికి పుష్కర స్నానం

**మక్తల్ ఆగస్టు 31 (జనంసాక్షి)**

మక్తల్ మండలంలోని సామాన్ పల్లి గ్రామంలో శ్రావణ మాసం చివరి శనివారం పురస్కరించుకొని శ్రీ ఆంజనేయ స్వామికి పుష్కర స్నానం చేయించారు. అంతకుముందు పవిత్ర కృష్ణా నది నుంచి తీసుకువచ్చిన కలశాన్ని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, భజన మండలి కమిటీ సభ్యులు భజన కోలాటం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద%శీ% వివరణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు టెక్ రాజ్ జోషి, గ్రామస్తులు, భజన మండలి భక్తులు మహిళలు, యువకులు పాల్గొన్నారు.



## ఘనంగా పదవి విరమణ సభ

**జూనియర్ అసిస్టెంట్ నారాయణ**

**కృష్ణ. ఆగస్టు 31 (జనం సాక్షి)**

కృష్ణ మండల పరిషత్ కేంద్రంలో ఉద్యోగ విరమణ, పొందిన జూనియర్ అసిస్టెంట్ నారాయణకు, ఏర్పాటు చేసిన సన్మాన సభలో హాజరైన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి. ఆ సభలో అనంతరం మాట్లాడుతూ, పని మీద ఆయనకు ఉన్న ఆసక్తి, పనిని ఎలా చెయ్యాలో అనే అంశంపై అవగాహనను ఆయన నుండి స్ఫూర్తిగా తీసుకోవచ్చని తెలియజేశారు. పని ఒత్తిడిని అధిగమించి, ఆ ఆధునిక యుగంలో కూడా సానుకూలంగా ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా నడుచుకోవడంపై అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి ,వరి, సాగు విధానంలో తగు జాగ్రత్తలు

**జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్**

కొండాపూర్ ఆగస్టు 31( జనం సాక్షి)

పంటలు సాగు చేసే విధానంలో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ రైతులకు సూచించారు. శనివారం కొండాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. ఋణ మాఫీ నిర్ధారణపై వస్తున్న దరఖాస్తులను, పరిశీలించి రైతులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. కొండాపూర్ మండలంలో రైతాంగం ముఖ్యంగా వరి, పత్తిలో



సాగు ఖర్చులు తగ్గించి మంచి దిగుబడులు పొంది ఆదాయాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండి సలహాలు సూచనలు ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి గణేష్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రేమ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాత బస్టాండ్ ఆంజనేయస్వామి శోభాయాత్ర

**మద్దూరు ఆగస్టు 31 (జనం సాక్షి)**

మద్దూరు మండల కేంద్రంలోని పాత బస్టాండ్ శ్రీ ఆంజనేయ స్వామి శోభాయాత్ర ను భక్తులు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో వచ్చే నాలుగవ శనివారం రోజు శ్రీ ఆంజనేయ స్వామివారి జల్లి బింది, ఉత్సవ విగ్రహం ఊరేగింపు,శోభాయాత్ర ఉత్సవాలను భక్తజనులు పురవీధుల గుండా భక్తి భావంతో భజనలు చేస్తూ ఆందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు యువత భక్తులు పాల్గొన్నారు.

## సాయమ్మ కుటుంబానికి సాయం

**పెబ్బేరు ఆగస్టు 31 (జనం సాక్షి)**



నిరుపేద కుటుంబానికి చెందిన మాజీ వార్డ్ సభ్యురాలు రాంపోగ్ సాయమ్మ కుమారుడు రాంపోగ్ వెంకటేష్ 30 ,గత కొంత కాలంగా అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఆ కుటుంబానికి తాము అండగా ఉన్నామంటూ, రంగాపురం గ్రామంలోని నిరుపేద కుటుంబాల కోసం తమ వంతు సహాయంతో ముందుకు వెళుతున్నారు. గ్రామ పెద్దలు,కృష్ణారెడ్డి,5 వేల రూపాయలు, వాసుదేవారెడ్డి 6 వేలు, శశిధర్ రెడ్డి 2వేలు,మిద్దె రాములు (విలేఖరి) 5వేలు గొల్ల బాలయ్య 3 వేలు రూపాయలు, వెంకటయ్య అందజేశారు.

## శనిశ్వర స్వామి దేవాలయంలో త్రయోదశి పూజలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి)**



నారాయణపేట పట్టణం లోని శనిశ్వరస్వామి దేవాలయంలో శనివారం పుష్యమి నక్షత్ర శనిత్రయోదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి నల్లటి వస్త్రాలతో పాటు నీలి రంగు పుష్పాలు నైవేద్యం సమర్పించి తై లభిషేకం నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా అర్చకులు నాగేందర్ మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ చేశారు పట్టణప్రజలు మహిళలు పరిసర ప్రాంతప్రజలు స్వామి వారిని దర్శించుకున్నారు.



## ఎంపీడీవో కార్యాలయం అకస్మికంగా తనిఖీ చేసిన డిపిఓ దక్షిణామూర్తి

**శ్రీరంగాపూర్ ఆగస్టు 31 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఓటర్ నమోదు ఎలాంటి తప్పులు లేకుండా ఓటర్ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆకస్మికంగా తనిఖీ చేసి అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో డిపిఓ దక్షిణామూర్తి ఆదేశాలు జారీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నందకిషోర్ సుదర్శన్ ఆంజనేయులు కార్యాలయ సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వర్షాలకు ఇల్లు నేలమట్టం

**పెబ్బేరు ఆగస్టు 31 (జనం సాక్షి)**

శుక్రవారం రాత్రి ఉందండి కురుస్తున్న వర్షాలకు పెబ్బేరు మండలంలో మూడు ఇల్లు పాక్షికంగా కులాయని నాయబ్ తాసిల్దార్ లక్ష్మీకాంత్ తెలిపారు. పెబ్బేరు మండలంలో 50.5 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. పెంచికలపాడు, బునియాదిపూర్రు, అయ్యవారిపల్లి గ్రామాలలో ఇల్లు పాక్షికంగా కులాయి. కురుస్తున్న వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని, కృష్ణానది పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పూర్తిగా శిథిలావస్థలో ఉన్న ఇళ్లను వీడాలని, ప్రాణం నష్టం జరగకముందుకే తగులు జాగ్రత్తలు పాటించాలని కోరారు.



## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ డి.జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులైన ఏఎస్ఐ రంగయ్య, బోత్పూర్ పిఎస్‌లో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మి నారాయణలను జిల్లా ఎస్పీ డి జానకి పోలీసు ప్రధాన కార్యాలయంలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ రోజుతో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని సూచించారు. పోలీసు ఉద్యోగం అంటేనే ప్రజా సేవ చేయడమేనని , క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించారని ఈ సందర్భంగా వారిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు ఆమె సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ నందు గత ఏడాది నుండి విధులు నిర్వర్తిస్తున్న ఆర్ ఐ శ్రీను జిల్లా నుండి నల్గొండ జిల్లాకి బదిలీ పై వెళుతున్నందున ఆయనకు వీడ్కోలు పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డిసిఆర్‌బి డిఎస్‌పి రమణా రెడ్డి, ఏఆర్‌డిఎస్‌పి శ్రీనివాసులు, ఏఓ రుక్మిణి బాయి తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

- **రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
- **వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో ఆగస్టు31 (జనంసాక్షి)**

బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి తూఫానుగా మారినందున వనపర్తి జిల్లాలో రానున్న 48 గంటల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలక్టర్ అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందస్తు చర్యల పై వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అధికారులు, పంచాయతీ సెక్రటరీలు స్థానికంగా ఉండాలని ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువులు కుంటలు తెగిపోవడానికి అవకాశం ఉందనే అంచనా ఉన్న వాటిని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. రోడ్లు, కల్వర్టుల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఒకవేళ తెగిపోయిన, కల్వర్టులు ఓవర్ ఫ్లో అయిన వెంటనే అటువైపు ఎవరు వెళ్లకుండా బారికెడ్ ఏర్పాటు చేసి సిబ్బందిని ఉంచాలని ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి కుటుంబాలను వెంటనే ఖాళి చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. మత్స్యకారులు మత్స్య వేటకు వెళ్లవద్దని అదేవిధంగా పశువులను మేతకు ఇడవవద్దని ప్రజలను కోరారు. ముఖ్యంగా కృష్ణ నది పరివాహక గ్రామాలు చింతరెడ్డి పల్లి, ఇర్లదిన్నె, నందిమల్ల, కిష్టంపల్లి, మూలమల్ల, జూరాల, గుంటిపల్లి, మోట్లంపల్లి, కత్తే పల్లి, ఆరేపల్లి, రేచింతల, వైశాగాపూర్, రామమ్మపేట, రంగాపూర్, రాంపూర్, జనుంపల్లి, మునగామాన్ దీన్నె, పెంచికల పాడు, బుర్దిపాడ్, గుమ్మడం, యాపర్ల, గడ్డ బస్వాపురం, పెద్దమారు, చిన్నమారు, బెక్కెం, వెల్టురు, సోలిపూర్, కాలూరు, చెన్నేపాడు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాను వల్ల ఏదైనా సమస్యలు వస్తె కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. తూఫాన్ కంట్రోల్ రూమ్ నెం. 08545-233525, 08545-220351, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీఓ పద్మావతి, జడ్పి సిఈఒ యాదయ్య, పిడిడి ఆర్‌డిఓ ఉమాదేవి, ఇరిగేషన్ ఈఈ మధుసూదన్ రావు, పంచాయతీ రాజ్ ఈఈ మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, డియల్పీఓ రఘునాథ్, ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ కళాశాలలకు దీటుగా స్టేట్ ర్యాంకులు సాధించాం

### జాగృతి కళాశాల ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్

**వనపర్తి బ్యూరో ఆగస్టు31 (జనంసాక్షి)**

కార్పొరేటు కళాశాలలకు దీటుగా స్టేట్ ర్యాంకులు సాధిస్తూ వస్తున్నామని వనపర్తి జాగృతి కళాశాల ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లాకేంద్రంలోని ఎంబి గార్డెన్ యందు జాగృతి కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థుల కోసం ఏర్పాటు చేసి స్వాగత కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్య సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్



సెక్రెటరీ జగదీష్ డిఐఈఓ అంజయ్య, మురళిగుప్తా ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్ లు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోనే గత 13 సం,,ల నుండి సాధారణ విద్యార్థులతో కార్పొరేట్ కళాశాలకు దీటుగా స్టేట్ ర్యాంకులను వరుసగా సాధిస్తూన్నామన్నారు. సాధారణ మైన ఫీజులతో గ్రామ స్థాయినుండి వచ్చిన సాధారణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ విద్యార్థులను రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలబెడుతున్న ఏకైక కళాశాల మాజాగృతి కళాశాల అని తెలుపుటకు ఎంతో సంతోషిస్తున్నా మన్నారు. విద్యార్థులు స్టేట్ ర్యాంకులు ఎలా సాధించాలి. ఆత్మవిశ్వాసం ఎలా పెంపొందిం చుకోవాలి, చదివిన విషయాలను ఎలా చాలా కాలం గుర్తించుకోవాలి విద్యార్థులు ఆత్మ న్యూనత భావాన్ని వదిలిపెట్టి, పట్టుదలతో, ఆత్మవిశ్వాసం తో, కసితో, మనుస్సుపెట్టి చదివితే సాధించ లేనిదంటూ ఏదీ ఉండదని, 'కాచిన చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయని, 'చెక్కనిదే శిల కదుపున శిల్పమెలా పుడుతుంది' అనే మాటలు విద్యార్థులు గుర్తుంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్, యజమాన్య సభ్యులు శ్యాంకుమార్, భాస్కర్, సత్యనారాయణలు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు ఈ జాగ్రత్తలు తీసుకోండి

### ఎస్సై సంతోష్ సూచనలు

**మానవపాడు, ఆగస్టు 31 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల్ జిల్లా, అలంపూర్ నియోజకవర్గం.. వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేయునది ఏమనగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొనవలెను అని శాంతినగర్ ఎస్సై యం సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాతబడ్డ ఇండ్లలో ఎవరైనా నివసిస్తున్నచో వారు కొద్ది రోజులు మీకు తెలిసిన వారి ఇంట్లో నివాసం ఉండగలరు అని తెలిపారు. కరెంటు స్తంభాల దగ్గరకు మరియు కరెంటు పనిముట్ల దగ్గరకు ఉండరాదు అన్నారు. ఎక్కడైనా చెట్లు విరిగిపడిన మరియు స్తంభాలు విరిగిపడిన కరెంటు వైర్లు తెగిపడిన వెంటనే విద్యుత్ అధికారులకు గ్రామ అధికారులకు మరియు పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు అని కోరారు. ఎక్కడైనా అధిక వర్షాలకు చెరువుల నుండి వాగులు పొంగిపొర్లుతున్నచో వాటి పక్కన ఉన్న రోడ్లపైకి వెళ్ళరాదు అని కోరారు. రోడ్డుపై వాహనాలలో వెళ్లేటప్పుడు చిన్నగా మరియు జాగ్రత్తగా వెళ్లగలరు అన్నారు. అనవసరంగా ఇంటి నుండి బయటికి రారాదు అని వర్షం కురుస్తున్నప్పుడు చెట్ల కిందికి స్తంభాల కిందకి వెళ్ళరాదు వెళ్లి పిడుగుపాటుకు గురి కాకూడదు అని కోరారు. పైన ఉన్న సూచనలను పాటించాలని శాంతినగర్ ఎస్సై యం సంతోష్ తెలిపారు.



## ప్రజలు ఎవరు అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప బయటికి రాకూడదు



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 31 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు ముఖ్య గమనిక రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించడమైనదని, ప్రజలు ఎవ్వరు అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రాకూడదని, ఏమైనా సమస్యలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 9100901605 కి సంప్రదించగలరు అని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఓటరు నమోదుకు మరో అవకాశం

రాజోలి, ఆగస్టు 31 (జనంసాక్షి) :

స్థానిక సంస్థల ఎన్నికల క్రమంలో ఎన్నికల సంఘం ఓటరు నమోదుకు మరో అవకాశమిచ్చింది. 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్ళు నిండేవారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చని స్పష్టం చేసింది. స్థానిక సంస్థల్లో యువత పాత్ర కీలకం. ఇప్పటికైనా ఓటరుగా నమోదు కాని యువత ఓటే తూటాగా ముందుకు సాగాల్సిన తరుణమిది. ఓటరు జాబితాలో పేరుందో లేదో చూసుకుని అప్రమత్తమవడం అత్యవసరం. ఈ నేపథ్యంలో ఓటరు జాబితాలో ఓటుందా, లేదా అనేది ఒక్కసారి సరిచూసుకోండి. లేకుంటే వెంటనే నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. బూత్ లెవల్ అధికారులు(బీఎల్వో) వారి బూత్ పరిధిలో ఓటరు జాబితాతో ఇంటింటా వివరాలను ఆరాతీస్తున్నారు. అనుమున్న ఓటర్ల పేర్లను మరియు మరణించినవారు, అత్తారింటికి వెళ్లిన ఆడపడుచుల వారి పేర్లను తొలగిస్తున్నారు.



## ఇంటి ఓట్లు ఒకే చోట

ఎన్నికల సమయాల్లో పోలింగ్ కేంద్రాల సర్దుబాటు క్రమంలో కుటుంబ సభ్యుల ఓటర్లు పోలింగ్ బూత్‌లు మారిపోవడం జరుగుతుంది. ఈ సారి ఇంటి ఓటర్లు ఒకే చోట ఉండే విధంగా చర్యలు చేపడుతున్నారు. గతంలోనే ఆధార్ అనుసంధానంతో డబుల్ ఓట్లను తొలగించారు. మరోసారి పకడ్బందీగా ఓటరు జాబితాను తయారు చేయనున్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1500 ఓటర్లకు మించి ఉండకుండా పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తారు. అదనంగా ఉంటే అవసరమైన చోట నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

## పల్లెల్లో ఆశావాహుల సందడి

గ్రామపంచాయతీ, జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలు త్వరలో నిర్వహించనున్న నేపథ్యంలో పల్లెల్లో ఓటరు నమోదు సందడి ఏర్పడింది. స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా ప్రస్తుత ఎన్నికల కమిషన్ రూపొందిస్తున్న వివరాలు, నమోదైన ఓటర్ల జాబితాలనే తీసుకోనున్న నేపథ్యంలో గ్రామాల్లో స్థానిక ఎన్నికల్లో పోటీకి ఉత్సాహం చూపుతున్న ఆశావాహులు తమకు అనుకూలంగా ఉండే యువత ఓట్లను నమోదు చేయించడానికి సిద్ధమయ్యారు. ఓటరు నమోదుకు దగ్గరే ఉండి యువతను ప్రోత్సహించే దిశగా చూస్తున్నారు. ఓటరు నమోదు ప్రక్రియతో స్థానిక ఎన్నికలు వచ్చినట్లుగానే భావిస్తున్నారు.

## ఆన్లైన్లో దరఖాస్తులు

ఓటరుగా నమోదు కావాలనుకునేవారు తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఫారం-6 తీసుకుని అందులో వివరాలు పొందుపరిచి అక్కడే కార్యాలయంలో సమర్పించాలి. ఆధార్ కార్డు, ఇంటి చిరునామాను సూచించే కరెంట్ బిల్లు, ఇతరత్రా ఏదేని ఆధారాన్ని జత చేయాల్సి ఉంటుంది. బీఎల్ వోలు క్షేత్రస్థాయిలో విచారించి ఓటరుగా నమోదు చేయనున్నారు.

## కార్యాలయాలకు వెళ్లలేనివారు ఇలా

గ్రామ పంచాయతీ కార్యాలయాలకు వెళ్లలేనివారు అరచేతిలోనే ఓటరుగా నమోదు కావచ్చు. వెబ్సై ట్లోకి వెళ్లాలి. సర్వీస్ పోర్టల్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి అందులో మొబైల్ నంబర్ సెల్ఫ్ రిజిస్ట్రేషన్ చేసు కోవాలి. అనంతరం లాగిన్ అవ్వాలి. ఆన్లైన్లో కొత్త ఓటుకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఫారం-6, జాబితా నుంచి పేరు తొలగింపుకు ఫారం-7, తప్పొప్పుల సవరణకు ఫారం-8, ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం కోసం ఫారం-6బి కనిపిస్తాయి. వాటిలో మీకు కావాల్సిన దానిపై క్లిక్ చేసి అందులో పొందుపర్చాల్సిన వివ రాలు నమోదు చేసి సబ్మిట్ చేయాలి. వివరాలు ఏఈఆర్వోకు వద్దకు వెళ్తాయి. పరిశీలించి ఆమోదిస్తారు.

# సిపిఎస్ విధానం రద్దు కోసం ఆందోళన

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు

సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 31 (జనం సాక్షి)

సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనకు పిలుపునిచ్చాయి. సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం పాటిస్తూ జిల్లా కేంద్రం సంగారెడ్డి లోని ఐబి వద్ద ఉదయం 10:30 గంటలకు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని




యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు పేర్కొన్నారు. శనివారం నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మునిపల్లి మండలంలోని ఖమ్మంపల్లి, మునిపల్లి, పెద్దగోపులారం, బుదేరా పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను కలిసి నిరసన కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని కోరడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులకు నష్టం కలిగించే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.అనురాధ కమిటీ సభ్యులు, మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి డి.మునేష్ నాయకులు సుధాకర్ రావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, చర్యలపై శనివారం ఆమె అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లాలో మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురియనున్న దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మట్టి మిద్దెలు, కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవరు నివాసం ఉండొద్దనీ ఇలాంటి ఇండ్లపై మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులకు ప్రజలు ముందే తెలియజేస్తే అవసరమైతే తక్షణమే వసతి కల్పిస్తారని అన్నారు . ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాలు, నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, కుంటలు, వాగులలోకి ఎవరు వెళ్లొద్దనీ , పశువులను సైతం నీటిలోకి తీసుకెళ్లొద్దనీ, ఈత కొట్టేందుకు యువత నదులు, ప్రాజెక్టుల వద్ద నీటిలోకి దిగవద్దనీ ,మత్స్యకారులు చేపలు పట్టేందుకు వెళ్లకూడదని సూచించారు.

## మత సామరస్యాన్ని కాపాడుదాం

మొదటి పేజీ తరువాయి..

మహమ్మద్ అబ్బాలుద్దీన్ వనపర్తి జామ మజీద్ సెక్రటరీ మాట్లాడుతూ..కుల మతాలకు అతీతంగా సోదర భావంతో ఉన్న వనపర్తి పట్టణ ప్రజల మధ్య మత పరమైన వివాదాలకు కుట్రలు చేస్తున్న వారిని గుర్తించాలని ముస్లిం మత పెద్దలుగా తాము పోలీసులను కోరుతున్నామని ఇలాంటి మతపరమైన అరాచకాలకు వనపర్తి పట్టణ ప్రజలు సహకరించరని, ఇతర ప్రాంతాల నుండి అసాంఘిక శక్తులు ఏవైనా పట్టణంలో చొరబడినట్లైతే వారిపై నిఘా పెట్టి గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుని శాంతి భద్రతలు కాపాడాలని పోలీసులను వారు కోరారు. ఈ విషయంలో పోలీసులకు మత పెద్దలుగా తమ సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తామని వారు పోలీసులకు హామీ ఇచ్చారు.

వనపర్తి సిపిఎం కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ

చాణక్య హై స్కూల్ ఘటనను సాకుగా చూపి వనపర్తి పట్టణంలో ప్రజలను ఇబ్బంది పెట్టే అరాచక శక్తుల ఆట కట్టించాలని పోలీసులను కోరుతున్నాను. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎంతటి శక్తులైనా వారి కుట్రలను చేదించాలని ఈ విషయంలో పోలీసులకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పి రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర్‌రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, ముని నాయక్, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్, నాగభూషణరావు, ఇన్స్పెక్టర్, అప్పల నాయుడు వనపర్తి పట్టణ 2వ, ఎస్ఐ రామరాజు, పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు

మొదటి పేజీ తరువాయి..

మహిళలకు రక్తహీనత రాకుండా ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్లు సిరప్ లు ఇవ్వాలని బరువు పిల్లలు ఎదుగుదల ఉండేలా బలవర్ధకమైన పోరం ఇచ్చేలా తల్లిదండ్రులను అవగాహన కల్పించాలని సూచించారు సెప్టెంబర్ నెలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకొండ అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి ఎంపీహెచ్ఈఓ మద న్మోహన్ ఫార్మసిస్ట్ సరిత పంచాయతీ కార్యదర్శి అంజయ్య పాల్గొన్నారు.



## ఆలయాల్లో శనిత్రయోదశి పూజలు

ఝరాసంగం,ఆగస్టు 31(జనం సాక్షి):

మండల పరిధిలోని ఏడాకులపల్లి, బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమం లో శనివారం శనిత్రయోదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారికి తైలం, నువ్వులు, నల్లవస్త్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఏడాకులపల్లి గ్రామ శివారులోని సప్తపూరి శనిఘాటుకు భక్తులు అధిక సంఖ్యలో తరిలి వచ్చి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

## జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులకు బహుమతులు అందజేత

సదాశివపేట ఆగస్టు 31(జనం సాక్షి).

పట్టణంలోని జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో నిర్వహించిన ఐఐటి,జెఈఈ,నీట్, ఓ లింపియాడ్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శనివారం




మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ నాగేందర్ హాజరై విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పరీక్షల ద్వారా విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముద్ద నాగనాథ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, సెక్రెటరీ పోల వెంకటేశం, డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రణీత రెడ్డి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## భవిత జూనియర్ కళాశాలలో స్పోర్ట్స్ మీట్

సదాశివపేట ఆగస్టు 31(జనం సాక్షి).

చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమే అని ప్రిన్సిపాల్ బాలరాజ్ అన్నారు. శనివారం పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో కళాశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపల్ బాలరాజ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్ అటహసంగా ప్రారంభించారు. యువతి యువకులకు వేరువేరుగా పోటీలు నిర్వహించారు. క్రికెట్,వాలీబాల్,షటిల్,త్రో బాల్, టెన్నికాయిట్, చదరంగం, క్యారమ్స్ వంటి మొదలగు ఆటలు నిర్వహించారు. ఈ స్పోర్ట్స్ మీట్ మూడు రోజుల పాటు జరుగనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బాలరాజ్ తెలిపారు. విద్యార్థులు క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారని, క్రీడల వలన మానసిక, శారీరక ఆరోగ్యం లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు వామనశర్మ సేవాలు అద్భుతం

**శివ్వంపేట ఆగస్ట్ 31 (జనంసాక్షి):**

తెలుగు పటుత్వానికి, తెలుగు సాహిత్యానికి తెలుగు భాష ఔనత్యానికి ఉపాధ్యాయులు వామన శర్మ సేవాలు అద్భుతమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దయానంద్ రెడ్డి పేర్కొన్నారు. శివంపేట మండలం చండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 12 సంవత్సరాలు తెలుగు పండితుడిగా వామన శర్మ కొనసాగుతూ ఇటీవల బదిలీల్లో ఆయన పదోన్నతిపై మండల పరిధిలోని పంబండ హైస్కూల్ కు వెళ్లడం జరిగింది. శనివారం చండీ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దయానంద్ రెడ్డి అధ్యక్షతన వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ వామన శర్మ సేవలను కొనియాడారు. క్రమశిక్షణకు మారుపేరుగా వామన శర్మ నిలిచారని కీర్తించారు. గత 12 సంవత్సరాలుగా విద్యార్థులతో పాటు గ్రామంలోని పెద్దలతో తనకున్న అనుబంధాన్ని వామన శర్మ నెమరేసుకున్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు అరుణ, రామారావు, సంతోశ్ కుమార్, పుష్ప, షాబోద్దీన్ నారాయణ రావు, జీవరత్నం లతో పాటు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

**చిలప్ చేడ్ ఆగస్టు 31 (జనంసాక్షి)**

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ సహాయనిది ఒక వరమని నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి అన్నారు చిలప్ చేడ్ మండలానికి సంబంధించి దాదాపుగా 40 చెక్కులు అందజేయడం జరుగుతుంది. సుమారుగా రూపాయలు 11 లక్షల 50 వేలు విలువ గల చెక్కులను బాధితులకు అందజేయడం జరుగుతుంది. గత బిఆర్ఎస్ ఆలయంలో సీఎం సహాయనిధి ద్వారా బాధితులకు 25 నుండి 30 శాతం వరకు సీఎం సహాయ నిధి ద్వారా బాధితులకు అందజేయడం జరిగింది. ప్రస్తుత ఈ ప్రభుత్వం సీఎం సహాయ నిధి ద్వారా బాధితులకు 15% వరకు తగ్గించి అందజేస్తున్నారు ప్రభుత్వం 15% కాకుండా 30 శాతం వరకు పెంచి సీఎం సహాయ నిధి ద్వారా బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, దుర్గా రెడ్డి, సంఘ గౌడ్ షఫీ సయ్యద్, హుస్సేన్ లక్ష్మణ్ జగన్ రెడ్డి రాజేందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వర్షంలో పింఛన్ల కోసం పడిగాపులు

**కోహీర్ ఆగస్టు31(జనం సాక్షి):**

అధికారుల నిర్లక్షం వృద్దులకు శాపంగా మారింది. వర్షంలో తడుస్తూ పింఛన్ల కోసం పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఈ సంఘటన మండలంలోని పిచెర్యాగడి గ్రామంలో చోటు చేసుకుంది. ఉదయం నుంచి వర్షపు జల్లులు కురుస్తున్నా పోస్టాఫీసు అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా పింఛన్ల పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు. తప్పని సరి పరిస్థితుల్లో వృద్దులు గంటల తరబడి వర్షంలో తడుస్తూ క్యూ లైన్లో నిలుచున్నారు. అధికారుల నిర్లక్షం పట్ల పలువురు వృద్దులు ఆందోళన వ్యక్తం చేశారు.

# ఎవరెస్టు పరిశ్రమ నుండి వస్తున్న కాలుష్యాన్ని అరికట్టాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్

**సదాశివపేట ఆగస్టు 31(జనం సాక్షి).**

మండల పరిధి అరూరు గ్రామ శివారులో ఉన్న ఎవరెస్టు పరిశ్రమ నుండి వెలువడుతున్న వ్యర్థ జలాలను అరికట్టాలని కోరుతూ కోనాపూర్ గ్రామానికి చెందిన యువకుడు కన్న సాయి కోనాపూర్ నుండి సంగారెడ్డి వరకు పాదయాత్ర నిర్వహిస్తుండగా, యువకుడి పాదయాత్రకు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎవరెస్టు పరిశ్రమ యాజమాన్యం అక్రమంగా అన్యాయంగా ఆరూర్, కోనాపూర్, గోకులారం గ్రామాలకు చెందిన ప్రజలను తీవ్రంగా ఇబ్బందులు గురిచేస్తుందని, ఎవరెస్టు పరిశ్రమ ప్రభుత్వానిబంధనలకు విరుద్ధంగా విడద జలాలను కాలువల ద్వారా గ్రామాలకు వదలడంతో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురి అవుతున్నారని అన్నారు. వ్యర్థ జలాలు వదలడంతో వ్యవసాయ భూములు కూడా బీడు భూములుగా మారిపోతున్నాయని, గత కొన్ని రోజులుగా అనేక ప్రజాసంఘాల నాయకులు అధికారులకు ఎన్నిసార్లు సమస్యలను విన్నవించిన పట్టించుకోవడం లేదని అన్నారు. పిసిబి అధికారులు ఎవరెస్టు పరిశ్రమ యాజమాన్యానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నరాని పేర్కొన్నారు. ఇప్పటికైనా



సంబంధిత అధికారులు మేలుకొని ప్రజలను కాలుష్య బారి నుండి రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు షాలోమ్, చరణ్, శ్రీకాంత్, మధు, సాయి కిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# చాకరిమెట్లలో మదన్ రెడ్డి ప్రత్యేక పూజలు

**శివ్వంపేట ఆగస్ట్ 31 (జనంసాక్షి):**

శ్రావణమాసం ఆఖరి శనివారం శని త్రయోదశిని పురస్కరించుకొని దట్టమైన అడవిలో భక్తులకు స్వయంభుగా దర్శనమిస్తున్న శ్రీ సహకార ఆంజనేయ స్వామిని నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మదన్ రెడ్డి దేవాలయంలో స్వామి వారి దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మదన్ రెడ్డి స్వామివారికి మన్నె సూక్త పారాయణము, బిల్వార్చన, పంచామృత అభిషేకం, చందన పూజ, మృత్యుంజయ హోమం లతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత



రామాలయంలో సీతా సమేత రామచంద్రుడిని, వ్రత మండపంలో కొలువైన మహాగణపతి, సరస్వతీ మాత, శ్రీ సత్యనారాయణ స్వామి, రామ పరివారం, సాయిబాబా దేవత మూర్తులను మదన్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ, నర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు యాదవ్, కౌన్సిలర్ నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, శివంపేట మాజీ ఎంపీటీసీ జంగం విజయ వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ సూర్యం చౌహన్, మంతూరి రమేష్, కే. గణేష్ గౌడ్ కాముని నాగేష్ తదితరులు ఉన్నారు.

# ఎవరెస్ట్ మూసివేతకు ఒక అడుగు

- కోనాపూర్ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర
- పీసీపీబీకి ఫిర్యాదు చేసేందుకు విన్నూత్న ప్రయత్నం
- కాలుష్యం నుంచి కాపాడేందుకు యువకుడి ప్రయత్నం

**సంగారెడ్డిప్రతినిధి, ఆగస్టు 31(జనంసాక్షి)**

సదాశివపేట మండలం ఆరూర్ గ్రామ శివారులోని ఎవరెస్ట్ ఆర్గానిక్స్ లిమిటెడ్ కంపెనీని మూసివేయాలని ఓ యువకుడు తన గళం విప్పి ఒక అడుగు ముందుకు వేశారు. కాలుష్యాన్ని వెదజల్లుతున్న ఎవరెస్ట్ కంపెనీపై పలుమార్లు నిరసనలు వ్యక్తం అవ్వడమే కాకుండా మూసివేయాలనే డిమాండ్లు కూడా ప్రతిపాదనలోకి వచ్చాయి. కంపెనీ వల్ల వాతావరణం కాలుష్యం కావడంతో పాటు ప్రజలు అనారోగ్యాల బారీన పడుతున్నారని నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కాలుష్యాన్ని వెదజల్లుతున్న కంపెనీని మూసివేయించాలని కోనాపూర్ గ్రామానికి చెందిన కన్నాసాయి అనే యువకుడు గ్రామం నుంచి హైదరాబాద్లోని పీసీబీ కార్యాలయానికి పాదయాత్ర నిర్వహించేందుకు సన్నద్ధం అయ్యాడు. అందులో భాగంగానే శనివారం తన పాదయాత్రను గ్రామం నుంచి ప్రారంభించాడు. కంపెనీ మూసివేతకు తనవంతు ప్రయత్నంగా



విన్నూత్న రీతిలో పాదయాత్ర ద్వారా ప్రజల గోడును వ్యక్తపర్చేందుకు ఒక అడుగు ముందుకు వేశాడు. ఆ యువకునికి బుదేరా గ్రామానికి చెందిన యువకులు వెంకటేష్,రవీందర్, ప్రతాప్, మహేష్ కలిసి శాలువాతో సన్మానించి వారి మద్ధతును తెలిపారు.

# వ్యాధులు ప్రబలకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 31(జనంసాక్షి)**

వ్యాధులు ప్రజబలకుండా మున్సిపల్ అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టాలని సీపీఐ పట్టణ కార్యదర్శి వినోద కోరారు. అకాల వర్షం దృష్టిలో పెట్టుకొని స్థానిక మున్సిపల్ అధికారులు పట్టణంలో మురికి నీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని డిమాండ్ చేశారు. దాశివపేట పట్టణ వ్యాప్తంగా ఎక్కడ చూసినా డెంగు మలేరియా విజృంభిస్తుందని, ప్రతి హాస్పిటల్లో డెంగు మలేరియతో జనం నిండిపోతున్నారన్నారు. ప్రాణాంతకమైన ఈ వ్యాధుల పట్ల



మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మురికి నీటిని శుభ్రం చేయించాలన్నారు. అలాగే మురికివాడల్లో బ్లీచింగ్ పౌడర్,దోమల నివారణకు పిచికారి చేయించాలన్నారు. సిద్దాపూర్ కాలనీ దుర్గా ఏరియా హనుమాన్ నగర్ఈ ప్రాంతంలో ముఖ్యంగా మున్సిపల్ అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. డెంగు విజ్రంభించకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండి ముస్తఫా, శంకరప్ప, యాకూబ్ అలీ, పూలమ్మ, జ్యోతి, రహిమాబేగం, శంకరమ్మ, తస్లీమ్, బాలమణి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలు ముఖ్యమే

## క్రీడల్లో విద్యార్థులు రాణించాలి

## ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నిజాంపేట్, ఆగస్టు 31 (జనం సాక్షి )**
చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి, జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ క్రీడలలో మండలంలోని ర్యలమడుగు, బచేపల్లె, నాగదార్, నిజాంపేట్ గ్రామాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు 150 మంది పాల్గొననున్నారు. ఇందులో అండర్ 14 బాలురు,బాలికలు, అండర్ 17 బాలురు బాలికలు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల పట్ల క్రీడల ప్రోత్సహిస్తున్నామన్నారు. క్రీడాలు ఆడడం వల్ల విద్యార్థులకు మానసిక దృఢత్వం కలుగుతుందన్నారు. తాను కూడా నిజాంపేట్, నారాయణఖేడ్ పట్టణ ఉన్నత పాఠశాలలు అంటే చాలా మక్కువ అని, ఏదైనా ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకరావాలని తెలిపారు. పాఠశాలకు సంబంధించిన కాంపౌండ్ వాల్, బాత్రూంలు త్వరిత గతిన ప్రారంభించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరడంతో గ్రామ వాస్తవ్యులు ఆత్మకూరు రాజు50వేలు, మాజీ ఎంపీపీ మల్లేశం 10వేల విరాళంగా ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ తాజా మాజీ సర్పంచ్ జగదీశ్వర చారీ, మాజీ ఎంపీపీ రమేష్ చౌహన్, మాజీ ఎంపీటీసీలు లింగారెడ్డి, కృష్ణ, రాంసింగ్, మావోహన్, నిజాంపేట్ ఉప సర్పంచ్ రాంచందర్ రావు, నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, మాజీ ఎంపీపీ మల్లేశం, ఇతర నాయకులు రథకిషన్, రాజు సెట్, రఘుపతి రెడ్డీ, ఇస్మాయిల్, వారిస్, రవి, వివిధ పాఠశాల పీటీలు విట్టల్ నాయక్, లింగం , మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# భారి వర్ష సూచన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ బ్యూరో, ఆగస్టు 31( జనం సాక్షి):
వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు రాబోయే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక నేపథ్యంలో జిల్లాకి రెడ్ అలెర్ట్ ప్రకటించడం జరిగిందన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు పనిచేసే చోట కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలని అన్నారు. మండల, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని అత్యవసర సేవలకు స్పందించి ప్రజలకు సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజలు ఏదేని అత్యవసర సేవలకు కంట్రోల్ రూము నంబర్లకు కాల్ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిపిఓ యాదయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# సెక్స్ వర్కర్ హక్కులపై అవగాహన

**సంగారెడ్డి, ఆగస్టు 31 (జనం సాక్షి)**
జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సంగారెడ్డి జి.భవానీ చంద్ర ఆదేశాలతో సెక్స్ వర్కర్ హక్కుల అంశంపై జిల్లా స్థాయి న్యాయ సమావేశాన్ని సంగ్రామ్ సంస్థ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఇంచార్జి కార్యదర్శి న్యాయమూర్తి రాధా కృష్ణ చౌహాన్ పాల్గొని మాట్లాడుతూ బుద్ధదేవ్ కర్మస్కర్ వర్సెస్ వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి తీర్పు ప్రాముఖ్యత , సెక్స్ వర్క్‌లో వ్యక్తుల సంక్షేమం, భద్రత కోసం భారత ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కమిటీ సిఫార్సుల గురించి వివరించారు. శాంతిభద్రతల విధివిధానాలలో విద్య యొక్క ప్రాముఖ్యత గురించి కూడా ఆయన వివరించారు. సెక్స్ వర్కర్ల ప్రాథమిక హక్కులకు భంగం కలగకుండా శాంతియుత సమాజాన్ని నిర్మించేందుకు న్యాయవాదులు, పోలీసులు, సంఘ నాయకులు సహాయం చేయవచ్చు ఆశాబావం వ్యక్తం చేశారు. సంగారెడ్డి అదనపు పోలీసు సూపరింటెండెంట్ సంజీవరావు



మాట్లాడుతూ వేశ్య వృత్తి యుగయుగాలుగా కొనసాగు తోందన్నారు. ఈ వృత్తిలో ఉన్న ట్రాన్స్ హిజ్రా మహిళలు నెమ్మదిగా ఇతర జీవనోపాధి మారడానికి సహకరిస్తామని, సుప్రీం కోర్టు ఆదేశాలను పాటిస్తామని వివరించారు. లలిత కుమారి జిల్లా మహిళా శిశు శాఖ అధికారి, సంగారెడ్డి జిల్లా, ట్రాన్స్/హిజ్రాల సంక్షేమం కోసం తాము తగినంత కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పోలీసు అధికారులు, విద్యాశాఖ, డీఎంహెచ్‌వో, పౌరసరఫరాల అధికారులు, సఖి సెంటర్ కౌన్సెలర్,70 మందికి పైగా ట్రాన్స్‌జెండర్ హిజ్రా ఎంఎస్ఎం వ్యక్తులు హాజరయ్యారు.

# మట్కా నిర్వహికులు, గంజాయి పెడ్లర్స్‌పై ఉక్కుపాదం

## పట్టణ ఇన్స్పెక్టర్ కాశినాథ్.

**జహీరాబాద్, ఆగస్టు 1(జనంసాక్షి ):**
పట్టణంలోని సుభాష్ గంజ్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ హాల్‌లో ఎండు ద్రాక్ష విక్రయాలు, మట్కా జూదం నిర్వహిస్తున్న 6 మందిని పోలీసులు అరెస్టు చేశారు. జహీరా బాద్ టౌన్ ఎస్సై పి.ఎ.శ్రీనివాస్ రెడ్డి ఉన్నతాధికారులకు సమాచారం అందించి వారి ఆదేశాల మేరకు దాడులు నిర్వహించారు. అక్కడ ఆరుగురు నిందితులు డ్రై గం జై విక్రయిస్తూ ఆన్‌లైన్‌లో మట్కా జూదం నిర్వహిస్తూ పట్టుబడ్డారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన మహ్మద్ ఖాజా పాషా అలియాస్ అడ్డూ (30), హౌసింగ్ బోర్డుకు చెందిన గుర్రం శ్రీనివాస్ (56), పుగట్‌నగర్‌కు చెందిన మహ్మద్ అక్రమ్ (32), మహ్మద్ అర్షద్ (29), మహ్మద్ సమీయుద్దీన్ (48) ఉన్నారు. రాంనగర్, కాంతారెడ్డి కాలనీకి చెందిన మహ్మద్ రఫీ(33). వారి నుంచి 400 గ్రాముల ఎండు గంజాయి, 11 స్మార్ట్ ఫోన్లు,



రూ.2410 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిని కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు.



# వసతి గృహాన్ని తనిఖీ చేసిన జోగిపేట మెజిస్ట్రేట్ ధనలక్ష్మి

**జోగిపేట, ఆగస్టు31( జనంసాక్షి ):**
జోగిపేట మున్సిపల్ పట్టణంలోని బాలికల వసతి గృహాన్ని శనివారం సాయంత్రం జోగిపేట కోర్టు మెజిస్ట్రేట్ కే. ధనలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులకు కడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా..నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులకు అడిగి వివరాలు తెలుసుకున్నారు. వసతి గృహంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి అంటూ అరా తీశారు. చదువు కోసం వసతి గృహాల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందించాలని, సీజనల్ వ్యాధుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హాస్టల్ వార్డెన్ కు ఆదేశించారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆమె సూచించారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదువులో ప్రతిభను చూపి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు మెజిస్ట్రేట్ ధనలక్ష్మి పలు సూచన సలహాలు చేశారు. మెజిస్ట్రేట్ వెంట కోర్టు సిబ్బంది, హాస్టల్ వార్డెన్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

**మొగుడంపల్లి ఆగస్టు 31(జనంసాక్షి )**
మొగుడంపల్లి మండల పరిధిలోని గోపనపల్లి చౌరస్తా సమీపంలో శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది ఓ వ్యక్తి సైకిల్ పై రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు వివరాలు తెలియాల్సి ఉంది.

# ఫార్మాసిటీకి వ్యతిరేకిస్తూ నిరాహార దీక్ష..!

**న్యాల్ కల్, ఆగస్టు 31, (జనం సాక్షి)**



వ్యవసాయమే ప్రధాన ఉపాధిగా జీవనం సాగిస్తున్న రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవాలని శరవేగంగా ప్రభుత్వం ప్రభుత్వ, యంత్రాంగం చర్యలు చేపడితే చూస్తూ ఊరుకోమని రైతులకు మద్దతుగా సెప్టెంబర్ 3న నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు రైతు ఉద్యమ నాయకుడు వడ్డీ ఆనందీశ్వర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రమైన న్యాల్ కల్ లో సెప్టెంబర్ 3న ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానున్న నిరాహార దీక్షకు మండలంలోని డప్పుర్, వడ్డీ, మల్గి గ్రామాలకు చెందిన ఫార్మాసిటీ భూనిర్వాసితులు అధిక సంఖ్యలో తరలివచ్చి, నిరాహార దీక్షను విజయవంతం చేయాలని రైతు ఉద్యమ నాయకుడు రైతులను కోరారు. పార్టీలకు కతీతంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, యువకులు రైతులకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

# సంజీవని హనుమాన్ ఆలయంలో భక్తుల సందడి

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 31(జనం సాక్షి)**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డి (పోతిరెడ్డిపల్లి ) చౌరస్తాలో గల శిల్ప వెంచర్ లోని సంజీవని హనుమాన్ ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.శనివారం సందర్భంగా ఆలయంలో తెల్లవారుజామున ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శివలింగానికి అభిషేకం నిర్వహించి అలంకరించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు వేద వ్యాస్, చంద్రశేఖర్ లు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# జిల్లాకు ఎల్లో అలర్ట్

## కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డిప్రతినిధి, ఆగస్టు 31(జనంసాక్షి)**



రానున్న 48 గంటలలో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08455 276155కు సమాచారం అందించాలని సూచించారు.